




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

* **ఆత్మానుభవం** అంటే--

కిరణ్ 'ఆత్మ'**ను** అనుభవించడం కాదు.,

ఆత్మ 'కిరణ్'ను (**నామ రూపాలను**) అనుభవించడం.

* అన్ని అనుభవాలతో పాటు ఆత్మానుభవం అనేది **ఒకటి** కాదు.

**అన్ని** అనుభవాలు కలిగేది ఆత్మానుభవం వలనే.

ఆత్మానుభవం **లేక** ఏ అనుభవం ఉండదు.

* నీవు '**రోగం**' అని దేనినైతే అంటున్నావో,

నిజానికి అది **కూడా** "ఆత్మానుభవం"లో **భాగమే**.

* అనుభవం **లేని** 'కేవల నమ్మకాని'కే మూఢ నమ్మకం అని పేరు.

అనుభవంలో నమ్మకం తో **పనిలేదు**.

* జగదానుభవం, దైవానుభవం **రెండూ** మాయే.

'**అనుభవమే**' సత్యం.

* **జ్ఞానికి**...... జీవితం ఒక '**అభినయం**'.,

**అన్యులకు**.... అది '**అనుభవం**'.

* నీ **ఆమోదం**తో కూడా నిమిత్తం **లేకుండా** ఉంటుంది 'ఆత్మానుభవం' అనేది.